శనివారం SATURDAY 25.11.2023

మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline



• వనం చిన్నబోయేంత జనం

**గోదావరి వరదతో జన ప్రవాహం పోటీ పడింది.**
**ఉరకలెత్తే పరవళ్లతో ఉత్సాహం బరికాసి ఉరికింది.**
**ఇసుక... వేస్తే రాలడం కష్టమని జనం కాళ్లకిందే ఉండిపోయింది.**
**నాయకుడి మాట వినాలన్న ప్రజల పట్టుదల ముందు వానచినుకు చిన్నబోయి రాలి పడింది.**

శుక్రవారం తీరం తీరమంతా జోరు జోరుగా సందడి సాగింది. గోదారి తీర నియోజకవర్గాలైన మంచిర్యాల, రామగుండం, భూపాలపల్లి, ములుగుల్లో సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభలు, ఇప్పటికే ఖరారైన బీఆర్ఎస్ విజయాన్ని కొత్త ఎత్తులకు తీసుకుపోయాయి. ములుగైతే తలుగు తెంపుకొన్న కోడెదూడలా ఆడి దుంకింది. ప్రాంగణంలో పట్టని జనం కుర్చీలను పక్కకు పారేసి, ఒకరినొకరు ఒరుసుకుని నిలబడ్డారు. నియోజకవర్గంలోని ప్రతి ముగ్గురిలో ఒకరు సభకు హాజరయ్యారు.

ములుగు పట్టణానికి 80 నుంచి 120 కిలోమీటర్ల దూరమున్న మండలాల నుంచి కూడా ప్రజలు రాత్రే వచ్చి సభకు హాజరయ్యారు. చట్టున చలి పెడుతున్నా, జోరున వాన కురిసినా సభ నుంచి ఒక్కరూ కదలలేదు సరికదా, సీఎం ప్రసంగం ముగిసిన తర్వాత కూడా కదలకుండా ఆయన్ను చూసేందుకు ఉత్సాహపడ్డారు. అది ములుగు కాదు; రేపటి బీఆర్ఎస్ ఘన విజయాన్ని ముందే చూపించిన కొత్త వెలుగు!

# రేపటి గెలుపు వెలుగు.. ములుగు

## ఉప్పొంగిన గోదావరి తీరం.. మేడారాన్ని తలపించేలా జన జాతర

సభా ప్రాంగణంలో పట్టనంత జనం.. కుర్చీలు తీసిపారేసి నిలబడి మరీ కేసీఆర్ ప్రసంగాన్ని విన్న ప్రజలు

నియోజకవర్గం నలుమూలల నుంచీ హాజరు.. సుదూర మండలాల నుంచి ముందు రాత్రే రాక

ములుగులో బీఆర్ఎస్‌కు భారీ మెజారిటీ ఖాయం.. జనాశీర్వాదంపై కేసీఆర్ విజయ దరహాసం